క్వార్టర్ ప్రమాణ ఆత్మ నుండి వెలువడిన శబ్ద తరంగముల శక్తి సామర్ధ్యముల ఏకీకరణ, కేంద్రీకరణల సమ్యుక్త స్థితి మాత్రమే. ఇది క్వార్టర్ ప్రమాణ ఆవరణలలో మాత్రమే పనిచేయును. దీని సామర్ధ్యము రూప స్థితులలోని క్రియావిధానముల ఉత్ప్రేరకముగా మాత్రమే పనిచేయును. రూపస్థితుల ప్రక్షాళన కార్యక్రమములో కూడా కొంతవరకు మాత్రమే పనిచేయును. మన యోగము ప్రకారము మనలో నిక్షిప్తమైన మాస్టర్ సి.వి.వి. ప్రిన్సిపుల్ యొక్క క్రియావిధానము ప్రకారము మనకు గల స్థూలము నుండి మహాపరనిర్వాణ దేహముల వరకు ఎన్నో కల్పముల నుండి పేరుకొని వున్న భూతభవిష్యత్ వర్తమానములలో చేసిన, చేయవలసిన క్రియా విధానములను మన ఆత్మ యొక్క ఉన్నత ప్రమాణములతో అనుసంధింపచేసి, ప్రక్షాళన ప్రక్రియను, నూతన శాశ్వత మానవ రూప నిర్మాణ ప్రక్రియను ప్రస్తుత క్రియా విధానమునకు ఎలాంటి ఇబ్బందిని, మార్పును కలుగచేయక, సమాంతర ప్రక్రియను జరుపుటకు ఏర్పరచబడిన మాస్టర్స్ వ్యూ యొక్క యోగ ప్రక్రియ. ఈ పద్ధతితో పోల్చుకొనిన క్వార్టర్ ప్రమాణ పరిణామ పద్ధతిని, ఆత్మ యొక్క అధిక ప్రమాణములు అయిన కోట్ల ప్రమాణ స్థితి క్రియావిధానములను పోల్చుకొనిన యడ్లబండి ప్రమాణమునకు గ్రహాంతర అన్వేషణ చేయు రాకెట్ ప్రమాణమునకు గల వ్యత్యాసము కలదు. గ్రహాంతర యానము యండ్లబండితో నెరవేరదని తెలిసి కూడా దానినే వాడుదామని అనుకునే మూర్ఖ ప్రయత్నము వంటిది.



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 13

పాత పద్ధతిలో కూడా ఆత్మ పూర్ణ ప్రమాణ స్థితిని పొందుటకు రెండుగా విడిన హాఫ్‌కప్‌లను ఒక చోటికి చేర్చి 'ఓవర్ లాప్' (ఒకదానిపై ఒకటి చేయునట్లుగా అగునట్లుగా చేసి అర్ధనారీశ్వ రత్వమును పొందటమే జరిగినది. రెండు హాఫ్ కప్‌లు ఒక పూర్ణ ప్రమాణము అగుట సంభవించలేదు. మన యోగము సిద్ధించిన రెండు హాఫ్ కప్‌లు ఒక సున్న (0) పూర్ణ ప్రమాణ అగుటయే గాక కోట్ల ప్రమాణ ఆదిఆత్మతో అనుసంధానము కూడా జరిగి సర్వశక్తి సంపన్నులు అగుట జరుగును.

పూర్వ ఋషులు వారి మార్గములో అవగాహన చేసుకొని అనుసరించిన విధానము, మన విధానములలో గల వ్యత్యాస ములను తెలుసుకొనవలెనన్న దేవాలయములలో ప్రతిబింబించు ఆనాటి ఋషులు ఏర్పరచిన ఆలయ ప్రాంగణ అవగాహన అవసరము. మన నూతన యోగమునకు, గతములో ఋషులచే ఏర్పరచబడిన పద్ధతులకు గల తారతమ్యములను పోలికలను గమనించుదము.

**దేవాలయములలో ఉన్న వాటిలో గమనించినవి - మన యోగములో వాటి తారతమ్యములు**

1) దేవాలయములలో ప్రతిష్ఠింపబడిన యంత్రము. దాని సామర్ధ్యము ప్రతిష్ఠించిన ఋషుల మంత్రబలము మీద ఆధారపడి ఉండును.

1) మనలో ప్రతిష్ఠింపబడిన మాస్టర్ సి.వి.వి. బీజాక్షరములు. దాని సామర్ధ్యము ప్రతిష్ఠించిన లేక ఇనిషియేషన్ ఇచ్చిన వాని

మీద ఆధారపడి ఉండక తనంతతానుగా అంతర్ దశలకు చొచ్చుకొనిపోయి పనిచేయును.

2) యంత్రము మీద నిలిపిన విగ్రహ రూప దర్శనము ఏ దశలో (కోశము) జరుగునో ఆ దశ వరకు యంత్రశక్తి చొచ్చుకొని పనిచేయును. రూపము యొక్క అడ్డంకి దర్శనముతో తీరును.

2) సి.వి.వి. బీజాక్షరములు ఉపదేశించిన వారి రూపము ఒక తొడుగుగా మనలో ప్రవేశించును. తొడుగు లేక తొడుగులు రూపస్థితులలో పనిచేయును. ఉపదేశకుని రూపదర్శనముతో రూపస్థితుల ప్రక్షాళన పూర్తి అయిన బీజ అక్షర క్రియా విధానము మొదలగును.

3) యంత్ర దర్శనము జరుగును.

3) హాఫ్ సింబల్ నుండి ఫుల్ సింబల్ వరకు మన ఉన్నతిని అనుసరించి దర్శింపబడును.

4) ఈ క్రియేషన్‌కు ఆరిజిన్ నిర్దేశించిన ప్రస్తుత ప్రణాళిక జరుగుటకు దోహదకారి యగును. ఇది ఆరిజిన్ సంకల్పము ప్రకారము జరుగును.

4) ప్రస్తుత ప్రణాళికకు సమాంతరముగా నూతన ప్రణాళిక జరుగుటకు దోహదకారి యగును. నూతన ప్రణాళికను నిర్వర్తించుటకు ఆరిజిన్ నెం.2ను నియమించిరి. ఈ సంకల్పమును నెరవేర్చుటకు ఆరిజిన్ నెం.2ను ఒక మానవ రూపముగా నియమించిరి.



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 14

5) దేవాలయములో తన్మయత్వమున అనిర్వచనీయమైన ఆనందమును కొందరు పొందగలము.

5) మన యోగ మార్గమున స్థూలశరీరములో కూడా గమనించదగిన వర్కింగును అందరు పొందగలము.

6) ఇష్టకామ్య సిద్ధి లభించును.

6) యోగ లక్ష్య సిద్ధి లభించును.

7) నైవేద్యములలో గల పోషక శక్తులను గ్రహించి విడుదల చేయును.

7) మన ఆత్మస్థితులను పోషక శక్తులను విడుదల యగునట్లు సి.వి.వి. ప్రిన్సిపుల్ చేయును.

**గుడికి వెళ్ళినట్లయితే గ్రహించవలసిన కొన్ని విషయములు.**

1) నిక్షిప్త యంత్రశక్తి వెలుగును చూడగలమా లేదా?

2) యంత్రశక్తి నుండి సామర్ధ్యమును మనము గ్రహించుచున్నామా? మన నుండి యంత్రశక్తి గ్రహించుచున్నదా?

3) యంత్రము మీద ప్రతిష్ఠించిన రూపము కండ్లు మూసుకొనిన కనబడుచున్నదా? కనబడితే ఎన్నిరోజుల వరకు కనబడుచున్నది. దాని ప్రకాశ ప్రభావమును తొలగించుటకు మన యోగము ప్రకారము ఉన్నతిని పొందుచున్న మనకు ఎంతకాలము పట్టుచున్నది?

మన అంతర్ వీక్షణములో మన దృష్టి మన ఆలోచనలు మనలో నిక్షిప్తమై ఉన్న మాస్టర్ ప్రిన్సిపుల్ మీద ఉన్నవా చెదిరిపోయినవా? అక్కడి ఆవరణ ప్రభావములో మనము మునిగిపోయినామా?

4) మన దేహకోశ ఆవరణలను పరిశీలించుటకు గుడి ఆవరణలు వాటి హారిజాంటల్ మరియు వర్టికల్ లాండ్స్ విభజనను గమనించాలి. ఋషులు వారి వారి అవగాహన ప్రకారము గుడిని రూపకల్పన చేశారు. గోపురము నుండి క్రిందివరకు ఎన్ని కోశములుగా విభజించిరి. భూమి బాహ్య ప్రదేశము నుండి గర్భగుడి వరకు ఏవిధముగా ఎన్ని ఆరణలుగా విభజించిరి. ఆయా ఆవరణలలో ఏఏవిధములుగా వారు చెప్పదలచుకొన్న విషయములు ఏర్పరచిరి. పరిశీలనకు తీసుకొనవలెను. శిల్పి సుందర దృశ్య నిర్మాణము వెనుక గల సిద్ధాంతములను గమనించాలి.

**గమనించిన కొన్ని ముఖ్య విషయములు :**

1) తిరుపతి వెళ్ళివచ్చిన తరువాత రెండు మూడు రోజులవరకు సాధన సమయములు వెంకటేశ్వరుని చూచుట.

2) గర్భగుడి వెనకాల కూర్చొని నెం.1 చేసుకుంటూ రూపదర్శనము కొరకు చూచినను ఏమీ చూడని స్థితి.

3) గుడిలోపలకు వెళ్ళుచుండగా వెంకటేశ్వరుని సింబల్‌గా గల చిహ్నమును చూచిన తోడనే ...... I will drop a drop of Prana in you (U) అని ఊహ. అందుగల 'I' shows vertical flow దాని క్రిందగల చుక్క ఒక బిందు మాత్ర ప్రాణ, అది U అనే దానిలోనికి వచ్చుచున్నది.

4) శివాలయమునకు వెళ్ళినప్పుడు వచ్చిన ఆలోచనలు. అక్కడ గల సింబల్‌ను చూచినప్పుడు బిందుస్థితిలో గల MPN



C.V.V. (January'08).p65 15 Shreesai Graphics Proof

లెవల్‌ను చుక్కగా చూచిన దాని క్రింద గల మూడు హారిజాంటల్ గీతలు మూడు హారిజాంటల్ లెవల్స్‌గా ఊహ. స్థూల సూక్ష్మ మానసిక లెవల్స్ మాత్రమే రూపస్థితులుగా మారినవి. ఆపైన అరూప బిందుస్థితి. దానికి వీటికి మధ్య ఖాళీ ప్రదేశము కలదు.

5) ఒక వినాయకుని గుడిలో 15 వినాయక రూపములు వివిధ భంగిమలలో కప్పుపై భాగమున వేసి ఉన్నవి. ఆ ఆవరణలో 16వ వినాయక విగ్రహము ఉన్నది.

(వినాయకుడు కుండలినీకి అధిష్టాన దేవత. రూపస్థితులకు అవసరమైన కుండలినీలు మన సిస్టమ్‌లో 15 ఏర్పడినవి. 16వ కుండలినీ పరిపూర్ణత పరిణామ క్రమములో ఉన్నది. '+' ఏర్పడుట అనగా కుండలినీ ఏర్పడుటయే.) దానిని చూడగనే మాస్టరు గారు చెప్పిన "15+"ల వరకు ఏర్పడినవి. ఈ విధముగా పరిణామ క్రమములో 100+లను పూర్తి చేసుకొనవలెను. పరిణామ క్రమములో చాలా కాలము పట్టును. ఆ పని మన యోగములో త్వరితగతిన పూర్తి చేయుదుము. '+' స్థితిని పొందిన రూపస్థితి మాత్రమే వర్టికల్ లెవల్స్ నుండి ప్రాణశక్తిని గ్రహించి తట్టుకొని విడుదల చేయు స్థితిలో ఉండును.

6) శివాలయములలో కొన్నిచోట్ల శివుని గర్భగుడి యందు ఉంచి అమ్మవారిని గర్భగుడికి కుడిభాగములో రైట్‌యాంగిల్‌లో ఉంచుట జరుగుచున్నది. అమ్మవారు అనగా ప్రకృతి. రూపస్థితికి ప్రతీక. అరూపస్థితి గర్భగుడికి పైన గల శిఖరస్థితి MPN లెవల్ నుండి MPN లోని స్థూలబిందువులుగా కండెన్సు అయి అవి

సమాంతర స్థితిలో స్థూలములుగా ఏర్పడిన విషయమును ఋషులు ఈ విధముగా ప్రకటించిరి అని తెలియుచున్నది.

7) గర్భగుడి శిఖరము వరకు గల గోపురము మీద చిత్రీకరించిన బొమ్మలు MPN లెవల్‌లో కూడా కండెన్సు కావలసిన రూపస్థితులు కలవని తెలియుచున్నది.

8) రామేశ్వరములోని శివాలయములో గల భావులలోని స్నానము వలన స్థూలసూక్ష్మ మానసిక లెవల్సులో గల 3 × 7 = 21 లెవల్సు నందు గల ప్రాణశక్తితో పునీతమైన తరువాతనే అంతరముగా గల భగవత్ దర్శనము కలుగునని తెలియుచున్నది. ఆ తరువాత అంతర్ దశల విభాగములు ఏర్పడలేదని తెలియుచున్నది.

9) గర్భగుడి బయటగల ఘంటను మ్రోగించుట శబ్దముతో ఆత్మకు మన సంకల్పమును అందజేయగలమని, పూజారి చేయు ఘంట ఆ సంకల్పమును ఆత్మతత్వము గ్రహించిన దానికి నిదర్శనముగా తెలియుచున్నది.

10) గర్భగుడిలోని విగ్రహము వరకు వెళ్ళిన తరువాత కండ్లు మూసుకొని నమస్కరించుట, ఆ విగ్రహము మనలో వేసిన ముద్రను చూచుటకు మనలో పలికి చూచుట అని అర్ధము. ఆత్మదర్శనము కావలయును బయటకు చూచుట కాదు లోపలకు చూడవలెననుటకు నిదర్శనము.

10) భగవత్ కీర్తన అనగా భగవంతుని స్తుతిలోని వర్ణనను విని ఆవిధముగా లోపల వెతుకుటకు ప్రయత్నము చేయవలెను.



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 16

11) గర్భగుడిలో వెలిగించిన దీపము (కాంతి+వేడిమి) నమస్కరించుచున్న మన వరకు వచ్చుటను మనలో గల చీకటిని, స్తబ్ద స్థితులను ఉత్తేజపరచుటకు వచ్చుట. గర్భగుడిలోని వెలుగు బాహ్య ఆవరణ వరకు వచ్చి వ్యాపించుట. బాహ్య ఆవరణను ప్రక్షాళన చేయుటకు చేయు ప్రయత్నము. దీనినిబట్టి అంతరాంతరములలో గల వెలుగు వ్యాప్తికంటే కదలిక వలన ప్రక్షాళన చేయుట ఉత్తమ పద్ధతి అని తెలియుచున్నది. మనలోని ఆది ఆత్మ కదలికలను మనము సింబల్ దర్శనముతో గ్రహించగలము. సింబల్‌లోని వెలుగు చారలు ఆత్మ కదలికలకు ప్రతీక. కనబడిన సింబల్ పెద్దదిగా కనబడి చిన్నదిగా దూరము జరిగినదా? చిన్నదిగా కనబడి పెద్దది అగుచు దగ్గిరగా జరిగినదా గమనించవలెను.

## అనంతపురంలో గుప్తగారి సంస్మరణ సభ

మాస్టరు సి.వి.వి. యోగమిత్రులు అనంతపురం ఎం.ఎన్. బ్రాంచి వారు శ్రీ దామరాజు వెంకట హనుమంతరావు (వరంగల్లు) వారి అధ్యక్షతన ది. 02-12-07 ఆదివారం సాయంత్రం 6 గం॥లకు అనంతపురంలో శ్రీమతి కె.కమలమ్మ గారి స్వగృహమంలో సమావేశమైనారు. ఇందు షుమారు 25 మంది పైగా యోగ సాధకులు పాల్గొనిరి. ప్రార్థనానంతరం గుంటూరు వాస్తవ్యులు శ్రీ పెండ్యాల వెంకట దామోదర గుప్త (పి.వి.డి.గుప్త) గారు గత నెల 22వ తేది గురువారం నాడు

మాస్టరు గారి క్షేత్రం "ఆల్‌బిట్" చేరినారని తెల్పి వారితో తనకు గల స్నేహాన్ని, గుప్తగారి ఔదార్యాన్ని హనుమంతరావుగారు కొనియాడారు. ఆ తర్వాత శ్రీమతి కె.కమలమ్మ, ఏలూరు వాస్తవ్యురాలు యోగసాధకురాలు శ్రీమతి కె. పద్మగారు, వరంగల్లు వాస్తవ్యురాలు శ్రీమతి డి.సరోజిని దేవి గారు, అనంతపురం వాస్తవ్యులు, ప్రధానోపా ధ్యాయుడు శ్రీ మోహన్‌రావు గారు శ్రీ నాగరాజు గారు తదితరులు కూడా శ్రీ గుప్తగారితో వారికి గల పరిచయాలను, గుప్తగారి ధాతృత్వాన్ని కొనియాడుతూ వారి మరణానికి తీవ్ర సంతాపాన్ని తెల్పినారు. గుప్తగారు స్థూలంలో మన మధ్య లేని లోటు మనకే కాదు మన యోగ సంస్థలకే తీరని లోటని వారి కుటుంబానికి కల్గిన యీ లోటును – ఆపదను మాస్టరు సి.వి.వి. యం.యన్.గార్లు అండతో గుప్త గారి కుటుంబ సభ్యులందరకు ధైర్యం కలిగించాలని ప్రత్యేకించి శ్రీమతి గుప్తగారికి వారి కుమారుడు సుబ్రహ్మణ్యం గారికి మనోధైర్యం అందించాలని, గుప్తగారి పవిత్రాత్మకు సదా మాస్టర్లు ప్రశాంత అనుగ్రహిస్తుండాలని మాస్టరు సి.వి.వి. – యం.యన్. గార్ల పునరాగమనంలో గుప్తగారు కూడా స్వస్వరూపులై అవతరించాలని ప్రార్థిస్తూ శ్రీ డి.వి.హనుమంతరావు గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని అనంతపురం యోగ సభ్యులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి యోగ మిత్రులు ఏకగ్రీవంగా అంగీకరించి గుప్తగారి ఆత్మ శాంతికై 10 నిమిషాలు అందరూ ధ్యానం చేశారు. శాంతి మంత్రంతో సభ పూర్తయింది.

**– కె. కమలమ్మ, అనంతపురం.**



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 17

## గుంటూరు

మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రండ్స్ సొసైటీ గుంటూరు సాధకులు సుమారు 125 మంది డిసెంబర్ కాల్ సందర్భంగా 31వ తేదీ ఉదయం 6 గం॥ ప్రార్థనతో ప్రారంభించి రాత్రి 8 గం॥ల వరకు ప్రాక్టీస్ చేశారు. సంస్కృత కళాశాలలో ఆడిటర్ శ్రీనివాసమూర్తి గారు మాస్టరు సి.వి.వి. యోగ ఫ్రండ్స్ సొసైటి గుంటూరు సాధకులు సంయుక్తంగా నిర్వహించినారు. ఉదయం, సాయంత్రం 6 గం॥ ప్రాక్టీస్, మధ్యాహ్నం, రాత్రి మెరిడియన్ ప్రాక్టీస్, 1వ తేదీ 6 గం॥ల ప్రాక్టీస్‌తో సమాప్తం అయినది. "M" కోర్సు 100 నేమ్స్ సాధకులందరు కలసి చేసి డిసెంబర్ కాల్ జయప్రదంగా నిర్వహించినారు. ఉదయం, సాయంత్రం టిఫిన్స్, మధ్యాహ్న, రాత్రి భోజనాలు ఏర్పాటు చేసారు.

మాస్టరు గారి సేవలో

ఎం.ఎస్. రామమోహనరావు

## కీ॥శే॥ శ్రీ చింతపల్లి హనుమంతరావు గారు

**(23-1-1923 - 3-11-2007)**



పిడుగురాళ్ళ యోగస్కూలు ప్రారంభమైన తొలిదశలో యోగములో చేరి దీక్షగా 67 సంవత్సరములు సాధన చేసిన యోగసాధకులు కీ॥శే॥ చింతపల్లి హనుమంతరావు గారు. వీరి

స్వగ్రామము పిడుగురాళ్లకు 10 మైళ్ల దూరమున నున్న మోర్జంపాడు, వీరి మేనమామ గారైన కోనంకి వేంకట నరసింహం గారు వీరు యోగంలో చేరేనాటికే యోగసాధకులు. మాస్టర్‌గారి ప్రేరణ వలన ఒకసారి నరసింహంగారు, తాను గురువు గారింటికి వెళుతూ అరే! నేను పంతులుగారింటికి వెళ్లుచున్నాను. నీవు కూడ రా అని వీరిని తనవెంట బసవయ్య పంతులుగారింటికి తనతో తీసికొని వెళ్లినారు. హనుమంతరావు గారి తండ్రి జగన్నాధరావుగారు ఒంగోలు మాస్టర్ గారి వద్ద యోగంలో చేరి శ్రద్ధగా యోగం చేసుకొనేవారు. హనుమంతరావు గారు తమ తండ్రిగారి ద్వారా ఇదివరకే పంతులుగారిని గురించి అనేక విషయములు వినటం జరిగింది. ప్రత్యక్షముగా చూడటం మాత్రము అప్పుడే. వారి శాంతస్వరూపము, మాటతీరు, అక్కడ వాతావరణము వీరిని ఆనందపరచినవి. తాను కూడా యోగములో చేరాలనే సంకల్పము కలిగింది. అదే విషయము వారికి నివేదించుకున్నారు. ఆ రోజు 1940 సంııమే 27వ తేది మాస్టర్‌గారి లింకు డేస్‌లో మొదటిరోజు. పంతులు గారు వీరి కోరికను మన్నించి, ఆ రోజు సాయంత్రం వీరికి యోగదీక్ష ఇచ్చారు. వీరు వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. పిడుగురాళ్లలో కూడా కొంతకాలము పనిచేశారు. రిటైరయిన తరువాత తన కుమారుల వద్దకు హైదరాబాద్ చేరినారు. వీరికి అనేక యోగానుభూతులు కలవు. 2001 సంవత్సరములో పిడుగురాళ్లలో లోటస్ కాన్ఫరెన్స్‌కు వీరు పత్నీసమేతంగా హాజరయినారు. తరచుగా



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 18

కలలలో పంతులుగారు కనబడుతుంటారని, తనకు టచ్ ఇచ్చి ఆశీర్వదిస్తూ ఉంటారని, ఈ యోగంలో చేరటం వల్ల తన జన్మ ధన్యమైనదని చెపుతుండేవారు. వీరు "మాస్టర్ యం.బి.యస్." అనే పుస్తకములో నేను మా గురువుగారు అనే వ్యాసములో, యోగ ప్రాక్టీస్ వలన తనకు ఆనందము కలుగుచున్నదని మాస్టర్ గారు తను అనుక్షణము గైడ్ చేస్తున్నారని వ్రాసికొన్నారు. వ్యాసము చివర తన పేరుతో బాటు ఆత్మానంద అని సంతకము చేసి వ్యాసము పంపినారు. గత ఐదారు మాసముల నుండి వీరి ఆరోగ్యము క్రమంగా క్షీణించటము మొదలైంది. మాస్టర్ యం.బి.యస్. శతాబ్ది స్మారిక కొరకు, వారి అనుభవాలు, గురువు గారితో వారికి గల అనుబంధమును గురించి, వ్రాసి పంపమని కబురు చేయగా ప్రస్తుతం తనకు వ్రాసి పంపే ఓపిక లేదని, యోగమిత్రుని ఎవరినైనా పంపితే విషయములు చెప్పగలను అని తెలియచేసినారు. అట్లే ఒక మిత్రుడు వారు చెప్పగా విని వ్రాసి ఇచ్చిన దానిని 'స్మారిక'లో ప్రచురించటం జరిగింది. బహుకాలము యోగం చేసుకునే అదృష్టము వీరికి మాస్టర్‌గారు కలిగించినారు. చివర రోజులలో వీరు చాలా బాధపడినారు. హైదరాబాద్‌లో వీరి పెద్ద కుమారుని ఇంట నవంబరు 3వ తేదీ ఉదయం స్థూల శరీరమును వదలి మాస్టర్‌గారి మాస్టర్‌గారి సన్నిధికి చేరినారు.

**- ఆర్.కె.మూర్తి**

## గురువుగారి సన్నిధిలో గుప్తాగారు



యోగ్యుడు, సహృదయుడు, ప్రీతిపాత్రుడు, దానశీలి, ఉత్తమ సాధకుడు శ్రీ పి.వి.డి.గుప్తాగారు, ది. 22-11-2007 ఉదయం గం॥ 7-30 ని॥లకు తనువు చాలించారని చెప్పడానికి చింతిస్తున్నాము. పూర్తి పేరు పెండేల వెంకట దామోదర గుప్త. ది. 26-8-1953 వినుకొండ (గుంటూరు జిల్లాలో) జన్మించారు. అంజనాదేవి గారిని 1978లో ఫిరంగిపురంలో వివాహం చేసుకొన్నారు. ఒక కుమారుడున్నాడు. పేరు శ్రీనివాస బాలసుబ్రహ్మణ్యం. ఆ పేరు మీదనే ఫాన్సిషాపు ప్రారంభించి, పుస్తక ప్రచురణ కూడా చేసేవారు. 1984 సంవత్సరములో, బహుళ ప్రాచుర్యం పొందిన "సత్యయోగ" గ్రంథం రచయిత కీ॥శే॥ శ్రీ దిడుగు నారాయణరావు గారి ద్వారా ఇనిషియేషన్ పొంది, కడపటి వరకు భృక్తరహిత తారక రాజయోగ సాధన చేస్తూనే వున్నారు. సత్యయోగ రచన సందర్భంగా, సర్వశ్రీ జి.చంద్రమౌళీశ్వరశాస్త్రి, కె.రంగాచార్యులు, రాయసం బుచ్చిరామచంద్రరావు, ఎం.సుబ్బారావు, పి.కేదారేశ్వరరావు,



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 19

కె.రాజారావు, ఆర్.ఎస్.పి. శాస్త్రి గార్లతోపాటు, గుప్తాగారు గూడా నారాయణరావు గారికి తమ సహాయ సహకారాలను అందించారు. ఆ తరువాత ఆ పుస్తక ప్రచురణ గూడా వారే నిర్వహించారు. ఆ పుస్తకము కాపీలన్నీ అయిపోగా, పునర్ముద్రణ అవసరాన్ని గమనించి, ఎవరి సహాయాన్ని అర్థించకుండా, రు.లక్షన్నరపైగా ఖర్చుపెట్టి సర్వాంగసుందరంగా "సత్యయోగము" గ్రంథాన్ని 2005వ సంవత్సరములో పునర్ముద్రించారు. 2005 సంవత్సరములో గుంటూరులో జరిగిన లోటస్ కాంగ్రిగేషను సందర్భంగా రు.140-00 ఖరీదుగా ఉన్న ఆ పుస్తకాన్ని సమావేశ సందర్భంగా రు.100-00కే విక్రయించారు. అంతేగాకుండా మీరు చదువుతున్న ఈ జర్నలు, కవరు పేజీని డిజైన్ చేసి, అచ్చువేసి 2000 కాపీలు ఉచితంగా మనకు బహుకరించారు. జర్నలు ప్రచురణ కుంటుపడే ప్రమాదం లేకుండా కాపాడారు. అటువంటి గుప్తాగారు కన్నుమూయడం మాకు తీరని లోటు. వారి కుటుంబానికి ఊరట కల్గించి సదా కాపాడమని మాస్టరు గారిని ప్రార్థిస్తున్నాం.

**- ఎడిటరు**

## యోగ స్కూలు, పిడుగురాళ్ళ డిశంబరు కాన్ఫరెన్స్ విశేషాలు

యోగస్కూలు, పిడుగురాళ్ళలో డిశంబరు 29, 30, 31 తేదీలలో సత్యయోగ సాధక మండలి యోగ ప్రార్థనా సమావేశములు జరిగినవి. షుమారు 70 మంది సాధకులు

ఇందు పాల్గొనినారు. ప్రతిరోజు మూడు సెషన్స్‌లో (విడతలుగా) సాధకులు కోర్సులు, ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, ప్లానెటరి ఫోర్సెస్ మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సు 7 ఎడ్జస్ట్‌మెంట్స్, మెర్రిలైఫ్ ప్రేయర్స్, గుడ్ డోమ్ యాక్టివిటీస్ సంబంధించిన ప్రేయర్స్ 'యం' కోర్సులో కొన్ని నామములు మరికొన్ని స్పెషల్ ప్రేయర్స్. ఈ సమావేశములో ప్రాక్టీస్ చేయటం జరిగింది. 30, 31 తేదీలలో మధ్యాహ్నము విరామ సమయములో, మాస్టర్‌గారి పరబ్రహ్మ తత్వమును గురించి, ఒన్ పాయింట్‌ను గురించి జానపాటి నారాయణమూర్తి గారు సాధకులకు సోదాహరణముగా వివరించిరి. 31వ తేది రాత్రి 12 గం॥లకు, మెరిడియన్, న్యూఇయర్ రెగ్యులేషన్ ప్రేయర్స్, శాంతి ప్రార్ధనలతో ప్రార్ధనా సమావేశములు ముగిసెను.

**- సెక్రటరి, సత్యయోగ సాధక మండలి,**

**యోగ స్కూలు, పిడుగురాళ్ళ.**

# మాస్టర్ సి.వి.వి. పరబ్రహ్మమే

**- ఆర్. కృష్ణమూర్తి**

సృష్టిలోని లోపములను సవరించుటకై, ఆ ఆది, ఆ పరబ్రహ్మము భూమిపై మానవునిగా (సి.వి.వి.) జన్మించి మానవులందరికి యిహము నందే శాశ్వతత్వము (Eternity), అమృతత్వము (Immortality), స్వాతంత్ర్యము (Independency) లభించునట్లు చేయుటకై భృక్తరహిత తారక రాజయోగమును 1910, మే 29వ తేదీన, మనకందించినారు.



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 20

ఐతే వారి పరబ్రహ్మ తత్వము నర్థము చేసికొనలేనివారు, సి.వి.వి. గారు మానవ మాత్రుడేనని, ప్రపంచములో అనేక ఆధ్యాత్మిక సంస్థలను స్థాపించిన మహాత్ముల కోవలోని వాడేనని, భౌతిక శాశ్వతత్వము (Physical Immortality) మానవుల కందించుటకై, ఒక సైంటిస్టు వలె యోగము అనే ప్రయోగము (Experiments) చేశాడని అనుకొనటం కద్దు. బహుశా ఇలాంటి వారు ఉదహరించే తార్కాణములు వారి బాహ్య జీవితమునకు సంబంధించినవిగా ఉంటున్నవి. ఉదాహరణకు, సి.వి.వి.గారు అందరు మానవులవలెనే జన్మించినారు. లోకధర్మము ననుసరించి, వివాహము చేసికొనినారు. భోగభాగ్యము లనుభవించినారు. సంతానమున్నది. మానవులకుండే బలహీనతలున్నవి. వీరి యాస్ట్రల్ గురువైన యం.టి.ఏ.గారే వారి కుమారుని విషయములో కఠినంగా వ్యవహరించుట లేదని, వస్త్రము పీల్చుట మానుకొనమని హెచ్చరించినారు. వారు యోగము స్థాపించినపుడు, 10 సంవత్సరములు సక్రమముగా, యోగమునను‌ష్ఠించిన వారికి, భౌతిక శాశ్వత్వము లభించగలదని ఆత్మ విశ్వాసముతో సాధికారముగా చెప్పినప్పటికి, అలా సాధించ లేకపోయినారు. కనుక వీరు ఒక మహనీయుడు, మహాయోగి, మహాత్ముడు, థియసాఫికల్ సొసైటీ వారు విశ్వసించే 'వరల్డ్ మాస్టర్స్'లో ఒకరు.

కాని వారి జీవిత సంఘటనలు, అనితర సాధ్యమైన వారి ప్రయోగములు, వారి ఆధ్యాత్మికౌన్నత్యము వారు సాధించిన ఘన విజయములు, వీనిని విశ్లేణాత్మకంగా పరిశీలించినపుడు గాని, వారు సామాన్య మానవుడు కాదని, లోకోద్ధరణకై, సాక్షాత్తు

ఆ పరబ్రహ్మమే, మానవ జన్మ తీసికొని, నూతన యోగము ద్వారా, సర్వమానవులకు (మానవజాతికి) ముక్తి లేక మోక్షము అనే ఆనందమైన స్థితిని యిహలోకమందే, అందించటానికై అవతరించినాడనే సత్యము గోచరము కాదు.

మిత్రులారా! ఈ క్రింది విషయములు శ్రద్ధగా గమనించండి.

1) 1993లో, కుంభకోణము యోగాలయ మిత్ర సంఘమువారు, మాస్టర్‌గారి 126వ జన్మదిన సందర్భముగా విడుదల చేసిన కరపత్రములో ఇట్లు తెలిపినారు. "మాస్టర్ సి.వి.వి.గారు పరబ్రహ్మము యొక్క మానవ అవతారము. వారొక్కరే మనకు ఇండిపెండెన్స్ ఇవ్వగల సమర్థులు. వారొక్కరే మనలను, త్రిమూర్తుల గ్రహముల ప్రభావము నుండి మనలను రక్షించగలరు". ఎవ్వరయిన ఎప్పుడైనా ఈ అభిప్రాయమును మార్చుకొనవలసిన అవసరమున్నదా?

2) యోగము ప్రారంభించునాటికే మాస్టర్‌గారు, అప్పటికి ప్రచారములో నున్న, అన్ని ఆధ్యాత్మిక మార్గములు, యోగములు, అనుష్ఠించి అనేక అతీంద్రియ శక్తులను సాధించి అమృతత్వ సాధనకై కృషిచేయటం మొదలుపెట్టారు. వారి ప్రథమ కళత్రము మరణానంతరము ఈ ప్రయత్నములు ఇంకను తీవ్రమైనవి. పతంజలి రాజయోగము ననుసరించి ఆ యోగరీత్యా అత్యున్నత స్థితికి చేరినారు. కనుకనే వారు సృష్టిబ్రహ్మతో, తన కుమారునిగా జన్మకు వచ్చునట్లు ఒడంబడిక చేసికొన కలిగిరి. ఐతే జన్మించిన తరువాత చందు అని పేరు పెట్టబడిన ఈ శిశువు జననము సామాన్య సృష్టిధర్మము ననుసరించి జరుగలేదు. గ్రహముల ప్రమేయము లేకుండ మాతాపితల కలయిక లేకుండ జరిగినది.



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 21

యోగ ప్రభావముతో చందు జీవ ప్రజ్ఞను, బయట తన వద్దనే ఉంచుకొని, మదర్ కుండలిని, ఈథరిక్, తన సంకల్పము, చందు జీవప్రజ్ఞల ద్వారా వెంకమ్మ గారిలో గర్భధారణ జరుగునట్లు చేసి, శిశువు పెరుగునట్లు చేయగా 13.3.1909 తేదీన ఆ శిశువు జన్మించెను. చందు గ్రహములకు తెలియకుండ జన్మించుటచే పుట్టిన రోజు నుండియే అనేక మహిమలు చూపెను. ధారాళముగా మాట్లాడ కలిగెను. వీరిలో ప్యూర్ మెమరి పనిచేసినది. మాస్టర్ గారికి సృష్టి రహస్యములన్నియు తెలిపినాడు. ఈ విధంగా మాస్టర్‌గారు తన యోగ శక్తులను పయోగించి, అసాధారణ ప్రక్రియ ద్వారా చందుని జన్మింపచేసెను. సృష్టిబ్రహ్మను సంప్రదించటం వారితో ఒడంబడిక చేసికొనటం – ఈ క్రియలన్నీ మానవ మాత్రులకు సాధ్యమేనా? పరబ్రహ్మ తత్వము వారిలో పనిచేయనిచో ఇది సాధ్యమేనా?

3) చందు షుమారు 14 నెలలు మాత్రమే జీవించెను. 1910 మే నెలలో చందు మరణించెను. తనకున్న అతీంద్రియ శక్తులతో శిశువును బతికించటం శిశువు తిరిగి మరణించటం – ఈ రకంగా అనేక పర్యాయములు జరిగెను. 'ప్రాణశక్తిని' శిశువునకు సప్లయి చేయనిదే, జీవించదని తెలిసికొనిన మాస్టర్‌గారు, మరియొక ప్రయోగము చేసెను. చందు యొక్క జీవాత్మ, మదర్ యొక్క జీవాత్మ, వారి సూక్ష్మ శరీరములు, సుందరము జీవాత్మ – వీని సహాయముతో మాస్టర్‌గారు ఊర్ధ్వ లోకములకు వెళ్లి ప్రాణశక్తి నెలవు తెలిసికొనెను. ఈ ప్రయోగములో మదర్‌ను, సుందరమును ట్రాన్స్ మీడియములుగా ఉపయోగించుకొనెను.

సుందరమునకు తగు సూచనలనిచ్చి మహాత్ముని అడిగి ప్రాణశక్తిని తీసికొని రమ్మని పంపెను. అలా తీసికొని రాబడిన ప్రాణశక్తిని ముందు తాను గ్రహించి, సుందరము ద్వారా చందుకు ట్రీట్‌మెంట్ ఇప్పించి, వానిని పునరుజ్జీవింప చేసిరి. ఇది ఒక మహాద్భుత ప్రయోగము. దీనికి సంబంధించిన సంఘటనలు 1910 మే 17వ తేది నుండి, చందు చివరిసారిగా ప్రాణము వదలువరకు అనగా 1910 జూన్ 10వ తేది వరకు జరిగెను. సుందరమును పైలోకములకు ప్రాణశక్తి కొరకు పంపినపుడు, వానిలో తన స్వశక్తితో నూతన జీవప్రజ్ఞను నెలకొలిపి, అతడు తన సామాన్య విధులను నిర్వర్తించుకొనుటకు ఏవిధమైన ఆటంకము కలుగకుండా చేసెను. మాస్టరుగారి జన్మ సృష్టిధర్మము ప్రకారము జరిగినదనుట సత్యము. వారి జాతకములోని గ్రహస్థితుల ననుసరించి, వారి జీవితములోని సంఘటనలు గ్రహ ప్రభావమునకు లోబడి జరిగెను. కాని వారి మెమొరాండము (కర్మానుభవము) 1910 నాటికి పూర్తిఅయి, ఆ తరువాత వారి ఆత్మశక్తియే వారి జీవితమును నడిపినది. నూతన యోగమును స్థాపించుటకు కారణభూతమైనది. 1910కి పూర్వమే మాస్టర్‌గారు అనేక సిద్ధులు పొంది యుండుట వలనను, ఆత్మశక్తి ప్రభావము వలనను, దివ్యశక్తుల మూలమునను, మానవాతీతమైన ప్రయోగములు సలిపిరి. స్థూల, సూక్ష్మ, లింగ శరీరములను తన ఇష్టానుసారముగా వేరుపరచి, పనిచేయించ కలిగినారంటే ఇచ్చట వారి ఉనికికి భంగము లేకుండా వారిని ఊర్ధ్వ లోకములకు పంపి సమాచారము గ్రహించుట, సృష్టి బ్రహ్మతో సంప్రదించుట, చందును జన్మింపచేసిన విధానము



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 22

ఇవన్నియు దివ్యప్రయోగములు. చందు సలహా ప్రకారము 1910 మే 29వ తేదీన సాయంత్రం గం॥ 8-30 ని॥లకు, యోగము ప్రారంభించుట, మే 30వ తేదీన అనంతప్రాణశక్తితో తనకు లింకు ఏర్పాటు చేసికొనుట (భూమికి తన ద్వారా) ఇవన్నీ సామాన్య మానవులు వారెంత మహాత్ములయినా సాధింప కలుగు కార్యములు కావు. పరబ్రహ్మతత్వము వీరిలో పనిచేయనిచో ఈ పనులు జరిగేవి కావు.

4) యోగము ప్రారంభించిన తరువాత, 752 మంది ప్రత్యక్షముగా శ్రీవారిచే ఇనిషియేషను చేయబడిరి. ఇనిషియేషన్ ద్వారా, మాస్టర్ గారు తానే వారిలో (వారి కుండలినులలో) తేజో బిందువుగా ప్రవేశించటం, వారి జీవప్రజ్ఞలను (stability) తొలగించి తన 'వ్యూ' (సంకల్పము) ప్రకారము వారిని డెవలప్ చేయటం సామాన్య విషయమేనా?

5) మాస్టర్ గారి యోగములో చేరుటకు వచ్చిన వారిని, ట్రాన్స్ మీడియముల ద్వారా "టెస్ట్" చేసి, వారి గత జన్మ వృత్తాంతములు, ఈ జన్మలో వారి శరీర నిర్మాణము ఇత్యాది వివరములు గ్రహించి తదనుసారము వారికి, దీక్షనివ్వటం. యం.టి.ఎ.గారి సలహాల ప్రకారం యోగ ఫ్రెండ్స్ సొసైటీని ప్రారంభించి, మీడియమ్‌లను డెవలప్ చేయటం, వన్ పాయింట్‌చే, యం.టి.ఏ. ద్వారా 'మాస్టర్' బిరుదు పొందటం వీటినిబట్టి మాస్టర్ గారు బ్రహ్మాంశ యందు జన్మించిన మహనీయుడనుటకు ఇంకను సందేహమా?

6) మన యోగానికి పరాకాష్ఠ దశ, మానవులలో ప్యూర్ మెర్రి లైఫ్ యాక్టివిటి పనిచేయటం. ప్రస్తుతం మానవ శరీర

నిర్మాణము ఇందుకనువైనది కాదు. యోగము సిద్ధించినపుడే, ఆ యాక్టివిటి పనిచేస్తుంది. ఐనను ఈ స్థితి దృష్టిలో మొదటిసారిగా మాస్టర్ గారిలో 1918 జూన్ 23వ తేదీన వర్కు చేసింది.

7) మాస్టర్ గారు, గ్రహములకు లోబడి జన్మించినను నూతన యోగము స్థాపించిన తరువాత వారిలో పరబ్రహ్మ తత్వము పనిచేసినది. వారిలో మెర్రి లైఫ్ యాక్టివిటి పనిచేసిన తరువాత, 3 రోజులకు ప్లానెటరి లీడింగ్ ప్రారంభమైంది. మాస్టర్‌గారు ప్లానెటరి రెగ్యులేషన్స్ ద్వారా వానిని మన యోగ కార్యక్రమములో భాగస్వాములుగా మార్చటం జరిగింది. డైరెక్ట్ లైన్ ఫోర్సెస్, ఆరిజిన్ నుండి మానవునికి (మాస్టర్ గారికి లేదా ప్రేయర్స్ చేసినపుడు ఆ శబ్దముల ద్వారా) గ్రహములకు, గ్రహముల ద్వారా తిరిగి భూమికి సరఫరా కాబడును. తద్వారా భూమికి శాశ్వతత్వము కలుగుటకు తగు మార్పులు జరుగును. అనగా కోర్సుల ద్వారా ప్రేయర్స్ ఉచ్ఛరించినపుడు శబ్దముల ద్వారా శక్తి ప్లానెట్స్‌కు చేరి, ఆ ప్లేనెట్స్ ద్వారానే, ఆ శక్తి సాధకులకు అందును. మొదటి యాక్టివిటిని టెలిఫోనిక్ యాక్టివిటి గాను, రెండవ యాక్టివిటిని టెలిగ్రాఫిక్ (వైబ్రేషన్స్) యాక్టివిటిగాను భావించ వచ్చును. అనగా ప్లానెట్స్ సృష్టిధర్మము ననుసరించి మానవుని ఆయుర్దాయము ఉన్నంతవరకు లిమిటెడ్ ప్రాణశక్తిని సరఫరా చేయు డ్యూటికి తోడుగా, మాస్టర్‌గారి ఆజ్ఞానుసారముగా ఈ న్యూ డైరెక్ట్ లైను ప్రకారము, వానికి అందచేయు ప్రాణశక్తిని సాధకులకు అందించుచున్నవి. దీనినే ప్లానెటరి లీడింగ్ అందురు. ఏది ఏమైనా మాస్టర్‌గారు గ్రహములను లోబరచుకొని



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 23

వాటిచే, కూడ యోగమునకు అనుకూలముగా పనిచేయించు చున్నారు.

8) మనము నిత్యము ప్రార్ధన (ప్రాక్టీసు) చేయునపుడు మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్ అని ప్రాక్టీస్ ప్రారంభించగనే, డైనమో స్టార్టయినట్లు ధారాపాతముగా శిరస్సుపై ప్రాణధారపడటం, అనేక రకములుగా వర్కింగ్ వైబ్రేషన్స్ జరగటం – ఈ ఒక్క ఋజువు చాలదా మాస్టర్‌గారు పరమాత్ముడని పరబ్రహ్మమని, తేజోమయుడని, గ్రహించటానికి?

9) మాస్టర్ గారిని గురించి ధృవనాడి,కాక భుజండర్ నాడి ఏమని చెప్పినవో చూడండి.

ధృవనాడి : 1) ఈ మహాత్ముడు బ్రహ్మాంశ యందు జన్మించును. పరబ్రహ్మావతారము. తనను ఆశ్రయించిన వారిని తనంత వానిగా చేయును.

2) సాక్షాత్తు పరబ్రహ్మ అంశలో పుట్టును. ఆత్మజ్ఞాన పరాయణుడు.

3) విరాట్పురుష సమానుడు, భగవానుడే భూమిపై అవతరించును.

4) యోగశక్తి ద్వారా బ్రహ్మలోకాది వృత్తాంతమును తెలిసికొనును.

5) ఇతడు విద్వాంసుడు పరేంగితజ్ఞాని. దయాదాక్షిణ్యములు కలవాడు. ప్రియంవదుడు. మృదుభాషి, వేదవేదాంగ తత్వజ్ఞుడు, తత్వబోధకుడు, దానశీలి.

ఈ విషయములన్ని పరమ సత్యములని వారి జీవితము వలన ఋజువైనది. కాక భుజండర్ నాడి ప్రాచీన తమిళ భాషలో

వ్రాయబడినది. మాస్టర్ గారి కాలములో ఈ నాడిని యన్.ఆర్.బి. వేంకటాచలము అను వారు చదివి చెప్పుచుండెడివారు. వీరు తరువాత కాలములో మాస్టర్ గారి శిష్యులయిరి.

6) వెంకాసామి పరబ్రహ్మావతారము. వారు దివ్యగుణ సంపన్నులు. అందరి యెడ సమదృష్టి కలవారు. ఆత్మజ్ఞాన వరాయణులు. దేవతలకును పూజనీయుడు. వీరి అనుగ్రహమునకు పాత్రులయిన వారిని 'కలి' (కాళి) యును ఏమియు చేయచాలదు.

వేంకటాచలముగారు మీడియము ఐన తరువాత కూడా కొంతకాలము 'నాడి' చదువు చుండెడివారు. మీడియములు కూడా ఇందులకై వారి వద్దకు పోయెడివారు. మీడియములు, యోగము నందు అధిక శ్రద్ధ చూపకపోవటం, 'నాడి'కి ప్రాధాన్యతనివ్వటం చూచి, ఆ నాడిని ఇక చదువనవసరం లేదని అందులోని విషయములు అతిప్రాచీన కాలములో మహాఋషులచే గ్రహగతులననుసరించి వ్రాయబడినవని, నూతన యోగము వచ్చిన తరువాత గ్రహములకు సాధకుల జీవితమును శాసింపచాలని పరిస్థితులు తలయెత్తునని, తెలిసి, ఆ నాడిని అటకమీది కెక్కించమని ఆజ్ఞాపించెను. 'నాడి' జోస్యము సాధకుల విషయములో భూత, వర్తమాన కలములలో తెలియచేయు విషయములు సరియగునేమోకాని, భవిష్యత్తు విషయములో పూర్ణ సత్యము వెలువరించలేవు. ఏలనన, మన యోగము గ్రహములకతీతమైనది. అవసరమైన ఎడల యోగము వారి జీవితానుభవములను, పూర్తిగానో, పాక్షికముగానో మార్పు



C.V.V. (January'08).p65 Shreesai Graphics Proof 24

చేయబడుటకవకాశమున్నది. మాస్టర్ గారి విషయము వేరు. ఆ మహానుభావునిలో పోల్చుకొనుట సమంజసము కాదు కదా!

మాస్టర్ గారు పరబ్రహ్మ అవతారమా, కాదా, అని తర్జన భర్జనలనవసరము. వారు పరబ్రహ్మమని నమ్మి మాస్టర్‌గారి డైరిలో 15-11-1915 తేదీన మాస్టర్ యం.టి.ఏ. గారి నుండి వచ్చిన సందేశము ప్రకారము, సంపూర్ణమైన భక్తివిశ్వాసములతో నమ్మకముతో తన జీవిత సర్వస్వమును, కుటుంబమును (ధనము కాదు) (Family) వినయ విధేయతలతో అర్పణము చేసి మాస్టర్ నామమును ప్రాక్టీస్ చేయుదురో (యోగ సాధన చేయుదురో) అట్టివారు ఈ యోగానికి మూలమైన పరబ్రహ్మముచే (ఆరిజిన్‌చే) రక్షింపబడుదురు. (డెవలప్ చేయబడుదురు) యోగ గమ్యము చేర్చబడుదురు. అలా నమ్మకము లేకుండా యోగ సాధన చేయువారికిని డెవలప్‌మెంట్ తప్పక ఉండి తీరుతుందని, కాని నెమ్మదిగా. ఇంతే తేడా. ఇది నా అభిప్రాయము. మాస్టర్ గారు కరుణామయుడు. వారికి తర, తమ బేధములు లేవు. వారి వారి అర్హతను బట్టి డెవలప్‌మెంట్ ప్రాసెస్ జరుగుతుంది. ఆధ్యాత్మిక విషయములలో, ముఖ్యముగా గురువుగారి విషయములో, మన భావన ఎట్లుండునో, ఫలితము కూడ అట్లే ఉండునని మన పెద్దల వాక్యము. "మంత్రే, తీర్థే, ద్విజే, దేవే, దైవజ్ఞే, భేషజే గురౌ యాదృశీ భావనా తస్య సిద్ధిర్భవతితాదృశీ" గమ్యము చేరటానికి రాజమార్గములుండగా, సమాంతరముగా నున్న డొంక మార్గములో ప్రయాణించటానికి ఇష్టపడేవారి విషయములో చెప్పేదేముంది. ఎవరిష్టము వారిది.

మాస్టర్ నమస్కారమ్.